క్లుప్తంగా

ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ పరీక్షలు



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

పూతలపట్టు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ రాత పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని హెచ్ఎం దామోదరనాయుడు తెలిపారు. ఈ పరీక్షకు 134 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. ఫలితాల్లో బండపల్లికి మొదటి స్థానం, పూతలపట్టుకు రెండవ స్థానం, బండపల్లికి మూడవ స్థానం వచ్చినట్లు తెలిపారు. మోహన్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, మోహన్, రవి పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరం రాములుగుడివీధిలోని జైన్ సంఘ మందిరంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఎస్‌వీ అరవింద్ ఐ ఆస్పత్రి వైద్యబృందం నిర్వహించిన ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. 155 మంది శిబిరానికి హాజరు కాగా 56 మందికి ఆపరేషన్‌కు ఎంపిక య్యారు. వారికి అన్నిరకాల వసతులు ఉచితంగా కల్పిస్తామని నిర్వాహకులు సుభాష్‌జైన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రేమ్‌చంద్, విశాల్, సాగర్, కమలేష్, అమిత్, రవి పాల్గొన్నారు.

ధర్మమార్గాన్ని అనుసరించాలి



తూంపాయనపల్లెలో ప్రచారం చేస్తున్న సభ్యులు

బంగారుపాళెం: మండలంలోని తూంపాయనపల్లెలో ఆదివారం త్రైత సిద్ధాంత భవద్గీతపై బంగారుపాళెం–2 ప్రబోధసేవా సమితి కమిటీ సభ్యులు ప్రచారం నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు ధనుంజయ, కమిటీ సభ్యులు చటర్జీ, మునిరత్నం, హేమంత్, చాముండి, హర్షవర్ధన్, లత, సరళ, రెడ్డెమ్మ, నాగమ్మ, శాంతమ్మ, చిట్టెమ్మ, విమలమ్మ పాల్గొన్నారు.

వినాయకుని సన్నిధిలో నెల్లిమర్ల ఎమ్మెల్యే



ఎమ్మెల్యే అప్పలనాయుడుకు స్వామివారి పటం అందిస్తున్న ఈఓ

కాణిపాకం(యాదమరి): కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అప్పలనాయుడు ఆదివారం దర్శించుకున్నారు. మధ్యాహ్నం స్వామివారి దర్శనార్థం ఆయన కుటుంబసమేతంగా విచ్చేయగా ఆలయ ఈఓ వెంకటేశు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ బాబు, బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో రామజన్మభూమి మహంత్



ఆలయంలో మహంత్ కమల్ నయన్‌దాస్

శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం ఆయోధ్య శ్రీరా మ జన్మభూమి ట్రస్టు ఉపాధ్యక్షులు మహంత్ కమల్ నయన్‌దాస్‌జీ దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద అధికారులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

తిరుపతి కల్చరల్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్టు సీఐటీయూ, రైతు, వ్యవసాయ సంఘాల నేతలు తెలిపారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఆయా సంఘాల నేతల జిల్లా సదస్సు నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.హేమలత, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలక్రిష్ణ మాట్లాడారు. దేశంలో లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ మీటర్లు పెట్టడం దారుణమన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇంటికీ లబ్ధి

- అర్హులందరికీ పథకాలు అందిస్తున్నాం
- మరో పదిహేను నెలల పాలనలో మరింత లబ్ధి చేకూరుస్తాం
- 'గడప గడపకు'లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

గుడిపాల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మూడేన్నరేళ్ల పాలనలో పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి నవరత్నాల ద్వారా లబ్ధి చేకూరిందని, మరో పదహైదు నెలల్లో మరింత లబ్ధి పొందవచ్చని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని 189 కొత్తపల్లె దళితవాడ, ఆదిఆంధ్రవాడ, 189 కొత్తపల్లె గ్రామాల్లో ఆదివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో కుటుంబం ఏ మేరకు లబ్ధిపొందిందో వారికి వివరిస్తూ బుక్‌లెట్ అందజేశారు. అర్హత ఉండి పింఛన్, సంక్షేమ పథకాలు వస్తున్నాయని, 1వ తేదీ తెల్లవారేసరికి వలంటీర్లు ఇంటింటికీ వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ప్రజలు ఎమ్మెల్యే ఎదుట ఆనందం వ్యక్తం చేశారు. ఓట్ల కోసం మీ ముందుకు రాలేదని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించేందుకు అన్నిశాఖల అధికారులతో మీ ముందుకు వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే సచివాలయంలో ఫిర్యాదు చేస్తే ఒకటి, రెండురోజుల్లోనే పరిష్కరిస్తారని ఆయన పేర్కొన్నారు.

విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. అందరికీ వైద్యం అందాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారన్నారు. మనబడి నాడు–నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. ఇంత మంచిపాలన అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు పెరిల్లా, రజనీకాంత్, జయకోడి గుణవతి, మణి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజు, సంపత్, కారిమేఘన్, పులేంద్ర, చిట్టి, సాయి, ప్రతాప్, విక్టర్, కృష్ణారెడ్డి, రవీంద్రారెడ్డి, సాయి, శిలంబరసన్, ఎంజీఆర్, రవి, రూబన్‌రమణ, భాగ్య, రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కార్పొరేషన్ కార్యాలయంలో స్పందన

చిత్తూరు అర్బన్: చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం స్పందన నిర్వహించనున్నట్లు కమిషనర్ జె.అరుణ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి స్పందన జరుగుతుందని, ప్రజల ఫిర్యాదులు స్పందనలో స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే నగరంలోని 50 డివిజన్లలో ఉన్న వార్డు సచివాలయ కార్యాలయాల్లో సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల మధ్యలో స్పందన జరుగుతోందన్నారు. స్థానికంగా ఉన్న ప్రజలు ఆయా సచివాలయాల్లో వినతులు అందజేయవచ్చన్నారు. ప్రజలు ఇంటి నుంచే కార్పొరేషన్ కాల్‌సెంటర్ 08572232745, వాట్సాప్ 9849907885 నంబర్లకు సమస్యలు తెలియజేయవచ్చన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పార్వతి తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు స్పందన జరుగుతుందన్నారు. ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరిస్తామన్నామని ఆమె పేర్కొన్నారు.

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపిద్దాం



ప్రచారంలో నేతలు

ఐరాల: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దేవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పిలుపునిచ్చారు. ఆయన విజయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇచ్చేందుకు సమష్టి కృషిచేయాలని కోరారు. ఆదివారం మట్టపల్లె, హరిజనవాడ, ఇందిరానగర్, చిన్నవెంకటంపల్లె, వైఎస్ గేట్, యల్లంపల్లెలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పట్టభద్రులతో కలిసి కరపత్రాలు పంచి ప్రచారం చేశారు. ప్రథమ ప్రాధాన్యత ఓటును పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి తరఫున రాధాకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

జమున వ్యక్తిత్వం అందరికీ ఆదర్శం



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర నేత పి.హరినాథరెడ్డి

తిరుపతి కల్చరల్: సమాజ చైతన్యానికి సినిమా అత్యుత్తమమైన సాధనమని, ఉత్తమ నటిగా రాణించిన జమున వ్యక్తిత్వం సినిమా రంగానికి ఆదర్శం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి తెలిపారు. ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సీపీఐ కార్యాలయంలో సినీ నటి జమున చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ జమున ప్రజానాట్య మండలి వ్యవస్థాపకులలో ఒకరైన గరికపాటి రాజారావు సహకారంతో సినిమా రంగానికి వచ్చారని తెలిపారు. అనేక ఒడిదుడుకులు వచ్చినా తన వ్యక్తిత్వాన్ని దిగజార్చుకోకుండా మొక్కవోని ధైర్యంతో అందరికీ ఆదర్శవంతంగా ఉండేలా జీవితాన్ని కొనసాగించారని తెలిపారు. ఆమె మృతి సినిమా రంగానికి తీరని లోటని తెలిపారు. ఏపీ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, ఉపాధ్యక్షుడు గుర్రప్ప, జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐటీయూసీ నేత వెంకటసుబ్బయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుమార్‌రెడ్డి, రాధాక్రిష్ణ పాల్గొన్నారు.

జోరుగా ఎడ్ల పందేలు

రామచంద్రాపురం మండలంలోని పీవీపురంలో ఆదివారం ఎడ్ల పందేలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యజమానులు తమ పశువుల కొమ్ములకు రంగులు వేసి చెక్కలతో తయారు చేసిన పలకలను కట్టి అలంకరించారు. కొంతమంది తమకు నచ్చిన నాయకులు, క్రీడాకారుల చిత్రాలను, వివిధ దేవుళ్లను బొమ్మలను పలకలకు అతికించారు. అనంతరం దొడ్ల నుంచి పశువులను వదిలారు. యువకులు పరుగులు తీస్తున్న పశువులను నిలువరించి వాటికి కట్టిన బహుమతులను సొంతం చేసుకునేందుకు పోటీ పడ్డారు. అనంతరం గ్రామస్తులు అన్నదానం చేశారు. - రామచంద్రాపురం



పశువులను నిలువరిస్తున్న యువకులు



రంకెలేస్తున్న కోడెగిత్తలు



నాయకుల ఫొటోలతో ఉన్న ఎద్దులు

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- విస్తృతంగా గ్రామాల్లో పర్యటించిన మంత్రి




చిచ్చిలివారిపల్లెలో మంత్రి పెద్దిరెడ్డికి హారతులిస్తున్న మహిళలు

పులిచెర్ల(కల్లూరు): ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడం జరిగిందని రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, భూగర్భగనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మూడోరోజు ఆయన మండలంలోని 8 పంచాయతీల్లో ఉన్న 43 గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. పర్యటనకు విచ్చేసిన మంత్రికి ప్రతి గ్రామంలో అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికీ ఆయన అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకించారు. సమస్యలు ఉంటే తెలియజేస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఏ సమస్య వచ్చినా తనను ఎప్పుడైనా కలవవచ్చని వారికి తెలియజేశారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం..

మండలంలోని చిచ్చిలివారిపల్లె, రేణుమాకులపల్లె, మంగళంపేట, పుచ్చలవారిపల్లె, గడ్డంవారిపల్లెల్లో నూతనంగా నిర్మించిన ఆర్‌ఓ ప్లాంట్లను, మంగళంపేట, నన్నూరువారిపల్లెల్లో అంగన్‌వాడీ కేంద్రాలను మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు. అలాగే ఆయన మండలంలోని 106 దళితవాడలోని డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గడ్డంవారిపల్లె పంచాయతీ పగడాలవారిపల్లెలో ఏర్పాటు చేసిన మంత్రి పెద్దిరెడ్డి తండ్రి దివంగత పెద్దిరెడ్డి లక్ష్మణరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీటీడీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్‌కుమార్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి మంత్రి పీఏ మునితుకారాం, రెడ్డీశ్వరరెడ్డి, వల్లివేడు రాజారెడ్డి, నాగరాజ ప్రసాద్, ముర్వత్ బాషా, ప్రసాద్, విజయభాస్కరరెడ్డి, భాస్కరరెడ్డి, చెంచురెడ్డి, లోకేశ్వరరెడ్డి, రాయల్‌మోహన్, జంపాల రాజేష్, రాశి ప్రసాద్, భార్గవి, రమణారెడ్డి, పృథ్వీ, సర్పంచ్‌లు సులోచన, మధు, మునిరత్నం, వాసుదేవరెడ్డి, అనిత, అమరావతి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.





తండ్రి దివంగత లక్ష్మణరెడ్డికి నివాళులర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిచ్చిలివారిపల్లెలో మహిళలకు అభివాదం చేస్తున్న మంత్రి

వినాయకునికి రూ.6లక్షల విరాళాలు



రూ.5లక్షల విరాళాన్ని అందజేస్తున్న దాతలు బాలకృష్ణారెడ్డి



సుధాకర్‌రెడ్డి, రూ.లక్ష విరాళ దాతలకు ప్రసాదాలు అందిస్తున్న ఈఓ

కాణిపాకం(యాదమరి): కాణిపాక వరసిద్ధి వినాయకస్వామికి భక్తులు రూ.6లక్షలు విరాళంగా ఆదివారం అందించారు. ఉదయం స్వామివారి నిత్యాన్నదానానికి ఐరాల మండలం చినకాంపల్లెకు చెందిన బాలకృష్ణారెడ్డి పేరున ఆయన కుమారులు సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి రూ.5లక్షలు, అలాగే కర్నూలుకు చెందిన విరాళదాత సుబ్బకృష్ణ నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెకంటేశుకు అందించారు. దాత కుటుంబసభ్యులకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, వేదపండితులచే ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

డెంగీ నియంత్రణకు పకడ్బందీ చర్యలు

చిత్తూరు అర్బన్: నగరంలో డెంగీ జ్వరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని నగర కమిషనర్ డా.జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. ఆదివారం నగర కమిషనర్ నగరంలోని 37వ వార్డు పరిధిలో టీవీ నాయుడు వీధిలో పర్యటించారు. స్థానికంగా 8 ఏళ్ల బాలుడికి డెంగీ జ్వరం నిర్ధారణ కావడంతో వారి గృహాన్ని పరిశీలించారు. గృహంలో దోమల లార్వాలను గుర్తించి నాశనం చేయించారు. దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై గృహస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రజారోగ్య విభాగం అధికారులు, వార్డు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. డెంగీ జ్వరాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో చర్యలు చేపట్టాలని, కరపత్రాలను పంచుతూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం, ఫీవర్ సర్వే పక్కాగా చేయాలన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఖాళీ స్థలాల్లో సత్వరం శుభ్రతా చర్యలు చేయించాలన్నారు. దోమల నియంత్రణకు ఫాగింగ్, కాలువల్లో మలాథియాన్ పిచికారీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా సాగాలి

చిత్తూరు అర్బన్: జగనన్న హౌసింగ్ కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులు నిరంతరాయంగా, వేగంగా జరగాలని నగర కమిషనర్ డా.జె.అరుణ హౌసింగ్ అధికారులను, వార్డు అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు. ఆదివారం ఉదయం కమిషనర్ నగర పరిధిలోని అనుపల్లి, తేనబండ హౌసింగ్ కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనుపల్లిలో వార్డుల వారీగా కేటాయించిన గృహాలు, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి ? అనుకున్న లక్ష్యం మేర ఎన్ని జరుగుతున్నాయి ? వేగవంతం చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై హౌసింగ్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా నిర్దేశించుకున్న ప్రకారం మార్చి 15 కల్లా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం నిరంతరం లబ్ధిదారులు, మేస్త్రీలతో సమన్వయం చేసుకుని పనులు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం కమిషనర్ తేనబండ లేఅవుట్‌లో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించి, అమినిటీ కార్యదర్శులకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఒత్తిడికి చెక్



జేశాప్ జిల్లా నూతన కమిటీ సభ్యులు

తిరుపతి తుడా: జర్నలిస్టులు ఒత్తిడిని అధిగమించాలంటే క్రీడలు ఎంతో అవసరమని ఏసీఏ చిత్తూరు జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు క్రికెట్ విజయ కుమార్ తెలిపారు. కపిలతీర్థం రోడ్డులోని కేబీఆర్ సమావేశ మందిరంలో ఆదివారం జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జేశాప్ వ్యవస్థాపకుడు, దివంగత సోడిశెట్టి దుర్గారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడిగా పులిగోరు శ్రీనివాసులు, కార్యదర్శిగా నెల్లూరు శ్రీనివాసులు, కోశాధికారిగా మంగళం సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులుగా దుగ్గాణి ప్రసాద్, ఎస్.ప్రసాద్, ఘట్టమనేని శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శిగా నల్లబోతుల ప్రసాద్, భూమిరెడ్డి నరేష్‌రెడ్డి, అర్ధమాల కామేష్, షేక్ రిహాన్, కార్యవర్గ సభ్యులుగా ప్రతాప్, తులసీరామ్, మునికృష్ణారెడ్డి, అమర్నాథ్, చల్లా విజయ్ కుమార్, మునిశేఖర్, లోకేష్, భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ నిత్యం వార్తల సేకరణలో నిమగ్నమయ్యే జర్నలిస్టులు తమ వ్యక్తిగత ఆరోగ్యంపైనా దృష్టి సారించాలన్నారు. ప్రముఖ సాహితీ కళారంగ వ్యవస్థాపకుడు కొత్తపల్లి మునిరత్నం మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం పరితపించే జర్నలిస్టులు సంఘంగా ఏర్పడి క్రీడలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ కార్యదర్శి పి.బాలచంద్ర మాట్లాడుతూ తిరుపతి జిల్లా జర్నలిస్టులు రాష్ట్ర స్థాయి క్రికెట్‌లో రాణిస్తూ పతకాలు సాధిస్తుండడం అభినందనీయమన్నారు. ప్రెస్‌క్లబ్ ద్వారా సంపూర్ణ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నాకర్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు రామకృష్ణ రాజు, వెంకటరెడ్డి, రాష్ట్ర సలహాదారు శ్రీనాథ్ రెడ్డి, కార్యదర్శి శివశంకరయ్య, ఉప కార్యదర్శి మోడియం ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కడుపు కొడుతున్న కేంద్రం



మాట్లాడుతున్న జి.ఓబులేశు

తిరుపతి కల్చరల్: కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తూ కార్మికుల కడుపు కొడుతోందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేశు ఆరోపించారు. ఏపీ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మూడవ మహాసభలు ఆదివారం తిరుపతిలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కార్మికులు బైరాగిపట్టెడ నుంచి కృష్ణాపురం ఠాణా వరకు ప్రదర్శన చేపట్టారు. అనంతరం అక్కడ బహిరంగ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది పనిచేస్తున్న అసంఘటిత రంగానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 1.78 కోట్ల మంది కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం సమరశీల పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి మాట్లాడుతూ రూ.లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయే వారికి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుమార్‌రెడ్డి, రాధాక్రిష్ణ, రాజా, ఎన్‌డీ.రవి, యూనియన్ రాష్ట్ర నేతలు అంజిబాబు, రమణ, సాంబశివరావు, చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

– జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

పలమనేరు: స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని జెడ్పీ చైర్మన్ వాసు అలియాస్ శ్రీనివాసులు అన్నారు. పలమనేరు పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో భోగనాథ్‌గుప్త జ్ఞాపకార్థం కుప్పం పీఈఎస్ వైద్యులచే ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యంపై పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నాయని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే పనులను చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా శిబిరానికి 124 మంది హాజరు కాగా వీరిలో 12 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేసినట్టు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమ దాత సుధీర్‌కుమార్, లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రవి, చంద్రయ్యశెట్టి, పూగొండి తదితరులు పాల్గొన్నారు.